# సాంఘిక శాస్త్ర సందేహం - సమాధానం

## బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూప్స్

### 1) భారతదేశ పటంలో శ్రీలంక ఎందుకు చూపబడుతుంది?




**జవాబు:**

మనం భారతదేశ పటాన్ని చూడటంలోనే పొరబడుతున్నాము. నిజానికి భారతదేశ పటంలో శ్రీలంకతో పాటు నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, చైనా, పాకిస్థాన్, మయన్మార్ కూడా చూపించబడతాయి.

కారణం:- భారతదేశం విశాలమైన భౌగోళిక విస్తీర్ణం కలిగి ఉండడం వలన భారతదేశపు భూభాగాలన్నీ చూపించాలన్నపుడు వాటి సరిహద్దులలో ఉన్న ఇతర దేశాలకు చెందిన చిన్న, పెద్ద భౌగోళిక ప్రాంతాలను తప్పక చూపించవలసి వస్తుంది.

ఉదా:- పశ్చిమబెంగాల్, బీహార్ మరియు త్రిపుర, అసోం, మేఘాలయ రాష్ట్రాల మధ్య బంగ్లాదేశ్ ఉంది. ఈ రాష్ట్రాలను చూపించినపుడు ఖచ్చితంగా బంగ్లాదేశ్ చూపవలసినదే. అదేవిధంగా సిక్కిం- అరుణాచల్ ప్రదేశ్ మధ్య భూటాన్, సిక్కిం - ఉత్తరాఖండ్ మధ్య నేపాల్, భారతదేశ ఉత్తర సరిహద్దున చైనా, వాయవ్య సరిహద్దులో పాకిస్తాన్ చూపబడతాయి. అందువలననే ఆయా దేశాలను తెలుపు రంగులో కానీ వేరే రంగులోకానీ చూపిస్తారు. దేశాలన్నీ చూపబడతాయి అనటానికి పై పటమును ఉదాహరణగా చూడవచ్చు.

పై భారతదేశ పటములో శ్రీలంక మాత్రమే చూపబడలేదు భారత భూభాగం సరిహద్దుగా (పరిధి వరకు) గల అన్ని దేశాలూ చూపబడ్డాయి.


**Subject Experts:**

KSV KRISHNA REDDY, GHM, ZPHS, GANTI, EAST GODAVARI

B. KRISHNA NAIK, SA, SS, GALIVEEDU, KADAPA



FOR LATEST UPDATES IN SOCIAL STUDIES SUBJECT JOIN IN

BEST SOCIAL TEACHER WHATSAPP GROUP

ADMIN KSV KRISHNA REDDY 9492146689 www.bestsocialteacher.com